క్లుప్తంగా

తండ్రి తరఫున వరుణ్‌సాయి ప్రచారం



ప్రచారం చేస్తున్న వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కుమారుడు వరుణ్‌సాయి

ఉండ్రాజవరం: వైఎస్సార్ సీపీ నిడదవోలు ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్యే జి.శ్రీనివాస్ నాయుడి తరఫున ఆయన కుమారుడు వరుణ్ సాయి శని వారం సాయంత్రం మండలంలోని సూర్యారావు పాలెంలో ఎన్నికల ప్రచారం చేశారు. ఈ ఐదేళ్లలో రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు చేసిన మంచి గురించి ఆయన ఇంటింటికీ వెళ్లి, ప్రజలకు వివరించారు. ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి రాజమహేంద్రవరం ఎంపీ అభ్యర్థి డాక్టర్ గూడూరి శ్రీనివాస్, ఎమ్మెల్యే అభ్యర్థి జి.శ్రీనివాస్ నాయుడిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ప్రచారంలో కోడూరి లక్ష్మణరావు, గుల్లపల్లి ఉదయ భాస్కరరావు, కోటిపల్లి గణపతి, సుంకర చిన్ని, దిద్దుపూడి విశ్వనాథం, సుంకర నాని, అంపా శ్రీరామూర్తి, కట్టా నారాయుడు, కోడూరి రమేష్, తొర్లపాటి జయంత్, సబ్బితి నాగేశ్వరరావు, సనమండ్ర సుధాకర్, యల్లమిల్లి పెద్దిరాజు తదితరులు పాల్గొన్నారు.

పోస్టల్ బ్యాలెట్‌కు ఏర్పాట్లు పూర్తి

నిడదవోలు: ఈ నెల 13న జరిగే సార్వత్రిక ఎన్నికల విధుల్లో పాల్గొనే ఉద్యోగులు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు వీలుగా ఈ నెల 6, 8 తేదీల్లో పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌కు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్టు ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఆర్. వెంకటరమణ నాయక్ శనివారం తెలిపారు. ఇందుకోసం నిడదవోలు మండలం సమిశ్రగూడెంలోని వికాస్ జూనియర్ కళాశాల్లో ఫెసిలిటేషన్ సెంటర్ ఏర్పాటు చేశామని చెప్పారు. ఈ నెల 6న పీవో, ఏపీవోలు, సెక్టార్ అధికారులు, డ్రైవర్లు, వీడియోగ్రాఫర్లకు ఇక్కడ తమ పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకునే అవకాశం కల్పించామన్నారు. నియోజకవర్గంలో 492 మంది పీవోలు, 1084 మంది ఏపీవోలు ఉన్నారని తెలపారు. అలాగే వికాస్ కళాశాలలో ఈనెల 08న ఓపీవోలు, ఇతర ప్రభుత్వాధికారులు, ఎన్నికల విధుల్లో పాల్గొనే రెవెన్యూ సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకునే అవకాశాన్ని కల్పించినట్టు ఆర్వో వెల్లడించారు.

గోపాలపురం: సార్వత్రిక ఎన్నికల విధుల్లో పాల్గొనే అధికారులు ఈనెల 6, 8 తేదీల్లో పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకోవచ్చని గోపాలపురం నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి కె. లక్ష్మీశివజ్యోతి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వారి కోసం స్థానిక బీఆర్ అంబేడ్కర్ గురుకుల బాలికల పాఠశాలలో ఫెసిలిటేషన్ కేంద్రానిఏర్పాటు చేశామని చెప్పారు. 6న ఈవీఎంల రెండో ర్యాండమైజేషన్ పూర్తయ్యాక మధ్యాహ్నం 2 నుంచి రాత్రి 10 గంటల వరకూ పీఓలు, ఏపీవోలు ఓటు వేయవచ్చన్నారు. అలాగే 8వ తేదీ ఉదయం 9 నుంచి సాయంత్రం ఆరు గంటల వరకూ ఓపీఓలు, సెక్టార్ అధికారులు తమ పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకోవాలని సూచించారు.


టీడీపీని వీడి వైఎస్సార్ సీపీలో చేరిక

తాళ్లపూడి: స్థానిక కాళింగపేటతో పాటు ఇతర ప్రాంతాలకు చెందిన పలువురు టీడీపీని వీడి వైఎస్సార్ సీపీలో చేరారు. ఆ గ్రామంలో శుక్ర వారం నిర్వహించిన కార్యక్రమంలో వారికి వైఎస్సార్ సీపీ కొవ్వూరు ఎమ్మెల్యే అభ్యర్థి తలారి వెంకట్రావు, రాజమహేంద్రవరం ఎంపీ అభ్యర్థి డాక్టర్ గూడూరి శ్రీనివాస్, పార్టీ నియోజకవర్గ పరిశీలకుడు రాజీవ్‌కృష్ణలు పార్టీ కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు. కాపు సంఘం నాయకులు వనిమిరెడ్డి శ్రీను ఆధ్వర్యంలో తాళ్లపూడికి చెందిన తమ్మినేని దివాకర్, పొన్నాడ తిరుపతి, మొదలవలస మోహన్, రెడ్డి రాజు, బెల్లాన శ్రీను, వనిమిరెడ్డి వీరబాబు, తమ్మిశెట్టి సత్యనారాయణ, ఈత మణి, పొలుబండి సుబ్రహ్మణ్యం మైగాపుల రామకృష్ణ తదితరు పార్టీలో చేరిన వారిలో ఉన్నారు.

మద్యం బాటిళ్లతో ఒకరి అరెస్టు

నిడదవోలు రూరల్: శెట్టిపేట గ్రామంలో మద్యాన్ని అక్రమంగా విక్రయిస్తున్న సుధాకర్ అనే వ్యక్తిని శనివారం అరెస్టు చేసినట్టు ఎస్ఈబీ నిడదవోలు సీఐ కె.వీరబ్రహ్మం తెలిపారు. సుధాకర్ వద్ద నుంచి 8 మద్యం బాటిళ్లను స్వాధీన పరుచుకున్నామన్నారు.

చెరువులో పడి యువకుడి దుర్మరణం



జొన్నకూటి తేజ మృతదేహం

కొవ్వూరు: చేపల చెరువులో నాటుపడవ బోల్తా పడి ఓ యువకుడు దుర్మరణం పాలయ్యాడు. మండలంలోని ధర్మవరం గ్రామంలో శనివారం సాయంత్రం ఈ దుర్ఘటన జరిగింది. అదే గ్రామస్తులైన జొన్నకూటి తేజ (25) వినోద్ అనే ఇద్దరు యువకులు కలిసి నాటు పడవపై చేపల చెరువులో షికారుకు బయలుదేరారు. ప్రమాదవశాత్తూ పడవ బోల్తా పడింది. దాంతో వినోద్ ఈదుకుంటూ ఒడ్డుకు చేరాడు. ఈత రాకపోవడంతో తేజ నీట మునిగి చనిపోయాడని కొవ్వూరు రూరల్ ఎస్సై కె.సుధాకర్ తెలిపారు. మృతదేహాన్ని చెరువులో నుంచి బయటకు తీసి పోస్టుమార్టం నిమిత్తం కొవ్వూరు సీహెచ్‌సీ తరలించామన్నారు. మృతుడి తండ్రి వెంకటరత్నం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని చెప్పారు. అవివాహితుడైన మృతుడు తేజ డిగ్రీ పూర్తి చేశాడు.

సొంతింట్లో నిశ్చింతగా..



నిడదవోలు జగనన్న కాలనీలోని ఓ ఇంటిపై లబ్ధిదారు ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్ర పటం



నిడదవోలులోని జగనన్న కాలనీ ఏరియల్ వ్యూ

- జగన్ ప్రభుత్వంలో పేదలకు పక్కా గృహాలు
- వందలాది మందికి ఒకే చోట నిర్మాణం
- మౌలిక వసతులతో సరికొత్త గ్రామాల్లా రూపుదిద్దుకుంటున్న కాలనీలు

నియోజకవర్గంలో గృహ నిర్మాణాలు ఇలా ..

మండలం	లబ్ధిదారులు	పూర్తయినవి గృహాలు	నిర్మాణంలో ఉన్న గృహాలు
నిడదవోలుఅర్బన్	2360	725	1629
నిడదవోలురూరల్	2254	481	1773
పెరవలి	865	375	488
ఉండ్రాజవరం	2124	725	1629

నిడదవోలు: నిరుపేదల సొంతింటి కలను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం సాకారం చేస్తోంది. అర్హులందరికీ స్థలాల పంపిణీతో పాటు సొంత స్థలం కలిగిన లబ్ధిదారులకు గృహాలు మంజూరు చేసింది. వందలాది మందికి ఒకేచోట స్థలాలు కేటాయించి, గృహ నిర్మాణాలు చేపట్టడంతో అవి కాలనీల్లా కాకుండా గ్రామాలుగా రూపుదిద్దుకుంటున్నాయి. ఈ కాలనీల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కూడా ప్రభుత్వం ప్రాధాన్యం ఇచ్చింది. స్థలాల మెరక పనుల దగ్గర నుంచి రోడ్లు, మంచి నీటి వసతి, విద్యుత్తు సరఫరా వంటి వాటిని ప్రభుత్వమే సమకూర్చడంలో గృహ నిర్మాణాలు వేగంగా సాగుతున్నాయి. సొంతింటి కల కార్యరూపం దాలుస్తుండడంతో లబ్ధిదారుల కళ్లల్లో ఆనందం కనిపిస్తోంది. జగనన్న కాలనీల్లో గృహ లబ్ధిదారులకు ఎలాంటి ఖర్చు లేకుండా ప్రభుత్వమే ఉచితంగా విద్యుత్తు మీటర్లను కూడా అందిస్తోంది.

గృహ నిర్మాణ సాయం పెంపు

పేదల నివాస స్థలాలకు టీడీపీ ప్రభుత్వం స్థలాలను కేటాయించలేదు. టీడీపీ ప్రభుత్వం గృహ లబ్ధిదారులకు ప్రభుత్వం రూ.1.50 లక్షల చొప్పున కేటాయిస్తే, వైఎస్సార్ సీపీ ప్రభుత్వం రూ.1.80 లక్షల చొప్పున కేటాయించింది. ఇంటి నిర్మాణాల్లో పేదలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కోరాదనే ఉద్దేశంతో ప్రభుత్వమే సిమెంట్, ఇసుక, గుమ్మాలు, కిటీకీలు, అవసరమైన వారికి స్టీల్ వంటి నిర్మాణ సామగ్రిని సబ్సిడీపై అందిస్తోంది. గృహ నిర్మాణాలు పూర్తయిన వారికి ఎలాంటి జాప్యం చేయకుండా సరఫరా చేసిన మెటీరియల్ ఖర్చును మినహాయించి మూడు దశల్లో బిల్లులు చెల్లిస్తున్నారు. ఇసుసు ఉచితంగా అందిస్తోంది. ఇంటి నిర్మాణాల కోసం డ్వాక్రా సంఘాల్లో సభ్యులైన మహిళల పేరిట బ్యాంకుల నుంచి రుణాలు మంజూరు చేయిస్తున్నారు.

నెరవేరిన సొంటింటి కల



ఎంతో కాలంగా ఎదురు చూస్తున్న సొంతింటి కల నెరవేరింది. ఇంత కాలం పట్టణంలో అద్దె ఇంటిలో నివాసం ఉండేవాళ్లం. జగనన్న ప్రభుత్వంలో ఇళ్ల స్థలం మంజూరైంది. ప్రభుత్వం ఇచ్చిన నిధులతో పాటు సొంత ఖర్చుతో చక్కటి ఇంటిని కట్టుకున్నాం. సొంతింటిలో నివాసం ఎంతో ఆనందంగా ఉంది. ఇది జగనన్న పుణ్యమే. ఆయనకు రుణపడి ఉంటాం.

– పొన్నాడ మీనాక్షి, నిడదవోలు జగనన్న కాలనీ

ముఖ్యమంత్రికి రుణపడి ఉంటాం



సీఎం వైఎస్ జగనన్న పుణ్యమా అని మాకు ఇంటి స్థలం వచ్చింది. దాంతో పాటు పక్కాగృహం కూడా మంజూరైంది. దాదాపు 10 ఏళ్ల నుంచి అద్దె ఇంటిలో నివాసం ఉంటున్నాను. పక్కా గృహం కూడా మంజూరు కావడం సంతోషంగా ఉంది. ఇల్లు నిర్మించుకుని పిల్లలతో సంతోషంగా ఉంటున్నాం.

– షేక్ పిరాని, జగనన్న కాలనీ, నిడదవోలు

నేడు వైఎస్సార్ సీపీ అభ్యర్థి వనిత ఎన్నికల ప్రచారం

దేవరపల్లి: వైఎస్సార్ సీపీ గోపాలపురం ఎమ్మెల్యే అభ్యర్థి, రాష్ట్ర హోం మంత్రి తానేటి వనిత ఆదివారం దేవరపల్లి మండలంలోని పలు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తారని ఆ పార్టీ మండల కన్వీనర్ కూచిపూడి సతీష్ తెలిపారు. ఉదయం 8 నుంచి కృష్ణంపాలెం, ధుమంతునిగూడెం, కొత్తగూడెం, రామన్నపాలెం, బుచ్చియపాలెం, అచ్చియపాలెం గ్రామాల్లో ఎన్నికల ప్రచారం జరుగుతుందన్నారు. సాయంత్రం 6 నుంచి దేవరపల్లిలో ఎన్నికల ప్రచారం జరుగుతుందని ఆయన తెలిపారు. మండలంలోని స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

నేడు చాగల్లు మండలంలో 'తలారి' ప్రచారం

కొవ్వూరు: వైఎస్సార్ సీపీ కొవ్వూరు ఎమ్మెల్యే అభ్యర్థి తలారి వెంకట్రావు ఆదివారం సాయంత్రం చాగల్లు మండలంలోని కలవలపల్లి, రామచంద్రపురం, చిక్కాలపాలెం, చిక్కాల గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తారు. కావున నియోజకవర్గ పరిధిలోని పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తరలి రావాలని ఆయన కోరారు.

కరగపాడులో న్యాయ విజ్ఞాన సదస్సు

గోపాలపురం: మండలంలోని కరగపాడు సచివాలయం వద్ద శనివారం న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. కొవ్వూరు సెకండ్ అడిషనల్ జ్యుడీషియల్ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ జి. సాయి కృష్ణ తన ప్రసంగంలో కరగపాడు నుంచి ఎలాంటి కోర్టు కేసులు లేకపోవడం అభినందనీయమన్నారు.

పేదలదే అంతిమ విజయం కావాలి



ద్వారకా తిరుమల మండలం సత్తెన్నగూడెం ప్రచారంలో అభివాదం చేస్తున్న అభ్యర్థి తానేటి వనిత

- కూటమి మేనిఫెస్టోను నమ్మి మోసపోవద్దు
- ఎన్నికల ప్రచారంలో వైఎస్సార్ సీపీ గోపాలపురం అభ్యర్థి తానేటి వనిత



ప్రచారంలో పార్టీ శ్రేణుల కోలాహలం

దేవరపల్లి: ప్రస్తుత ఎన్నికలు పేదలు, పెత్తందార్ల మధ్య జరుగుతున్న యుద్ధమని, ఈ పోరులో అంతిమ విజయం పేదలదే కావాలని వైఎస్సార్ సీపీ గోపాలపురం ఎమ్మెల్యే అభ్యర్థి, రాష్ట్ర హోం మంత్రి తానేటి వనిత అన్నారు. ద్వారకాతిరుమల మండలంలోని సత్తెన్నగూడెం, రాళ్లకుంట, కొమ్మర, కోడిగూడెం, సాయన్నపాలెం, మద్దులగూడెం, సీహెచ్ పోతేపల్లి గ్రామాల్లో శనివారం ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాల ప్రజలు మంత్రి వనితకు అడుగడుగునా బ్రహ్మరథం పట్టి, పూలవర్షం కురిపించారు. పలుచోట్ల మహిళలు ఆమెకు హారతులిచ్చి, విజయ తిలకం దిద్దారు. ప్రచారంలో భాగంగా వనిత మాట్లాడుతూ దేశంలోని 120 కోట్ల ప్రజల సంక్షేమానికి బీజేపీ రూ.10 లక్షల కోట్లు ఖర్చు చేస్తామని చెబుతుంటే, కేవలం 5 కోట్ల జనాభా ఉన్న ఆంధ్రప్రదేశ్ ప్రజల సంక్షేమానికి రూ. 6 లక్షల కోట్లు వెచ్చిస్తానని చంద్రబాబు హామీ ఇవ్వడం హాస్యాస్పదంగా ఉందన్నారు. చంద్రబాబు మేనిఫెస్టో మోసపూరితమైందని దీనిని బట్టి అర్థం అవుతోందన్నారు. కూటమి ఉమ్మడి మేనిఫెస్టోలో బీజేపీ నేతల ఫొటోలు లేవంటే, బాబు హామీలపై బీజేపీ నేతలకు నమ్మకం లేదని బోధ పడుతోందన్నారు. గత టీడీపీ హయాంలో కనీసం రెండు లక్షల ఉద్యోగాలు కల్పించలేని చంద్రబాబు, ఈసారి అధికారంలోకి వస్తే 20 లక్షల ఉద్యోగాలు ఇస్తామని ప్రకటించడం దారుణమన్నారు. ఈనెల 13న జరిగే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటేసి గోపాలపురం ఎమ్మెల్యేగా తనను, రాజమహేంద్రవరం ఎంపీగా డాక్టర్ గూడూరి శ్రీనివాస్‌ను అఖండ మెజారిటీతో గెలిపించాలని వనిత ఓటర్లను అభ్యర్థించారు. కోడిగూడెంలో నిర్వహించిన ప్రచారంలో రాజ్యసభ సభ్యుడు గొల్ల బాబురావు కూడా పాల్గొన్నారు. రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ చెలికాని రాజబాబు, జెడ్పీటీసీ సభ్యుడు చిగురుపల్లి శామ్యూల్, పార్టీ మండల కన్వీనర్ ప్రతాపనేని వాసు, చెలికాని బుల్లియ్య, పోలంపల్లి అనిల్‌బాబు, చెలికాని సంజయ్‌బాబు, పల్లపాటి ధర్మారావు, మానుకొండ సుబ్బారావు, గుర్రాల లక్ష్మణ్, తాండ్ర సురేష్ తదితరులు ప్రచారంలో పాల్గొన్నారు.

కూటమికి ఓటేస్తే దోచుకో.. దాచుకో

- వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీనివాస్ నాయుడు
- సాయంత్రం ముక్కామల, ఉదయం నిడదవోలులో ఎన్నికల ప్రచారం



ముక్కామల ప్రచారంలో మాట్లాడుతున్న నిడదవోలు ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీనివాస్ నాయుడు



నిడదవోలులో శ్రీనివాస్‌నాయుడి ప్రచారంలో బైక్ ర్యాలీ

పెరవలి: తెలుగుదేశం కూటమికి ఓటు వేస్తే దోచుకో–దాచుకో అన్న రీతిలో ఆ నాయకులు వ్యవహరిస్తారని, పేదల సంక్షేమాన్ని ఏమాత్రం పట్టించుకోరని వైఎస్సార్ సీపీ నిడదవోలు ఎమ్మెల్యే అభ్యర్థి జి.శ్రీనివాస్ నాయుడు అన్నారు. శనివారం సాయంత్రం మండలంలోని ముక్కామల గ్రామంలో ఆయన ఎన్నికల ప్రచారం చేశారు. ఉదయం నిడదవోలు పట్టణంలోని పలు వార్డుల్లో ప్రచారం సాగించారు. సాయంత్రం వందలాది మంది వైఎస్సార్ శ్రేణులతో కలసి ర్యాలీగా వెళ్లిముక్కామల ప్రజలను ఓట్లు అభ్యర్థించారు. జనం అడుగడుగునా ఆయనకు హారతులు ఇస్తూ, పూలవర్షం కురిపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఐదేళ్లు ఎమ్మెల్యేగా అవినీతి మచ్చ లేకుండా పని చేసి, నియోజకవర్గాన్ని రూ.2 వేల కోట్లతో అభివృద్ధి చేశానన్నారు. ముక్కామల గ్రామస్తులకు వివిధ సంక్షేమం పథకాల రూ.35 కోట్లు, గ్రామంలో అభివృద్ధి పనులకు రూ.25 కోట్లు ఖర్చు చేశామన్నారు. ఇవే కాకుండా పేదలకు ఇళ్ల స్థలాలు, గోదావరి లంక రైతులకు గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా లీజు పట్టాలు ఇచ్చామని గుర్తు చేశారు. మరోసారి అవకాశం ఇస్తే మోడల్ నియోజకవర్గంగా నిడదవోలును తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుకే వేసి తమను గెలిపించాలని కోరారు. ప్రచారంలో ఎంపీపీ కార్పెర్ల ప్రసాద్, ముక్కామల సర్పంచ్ కేతా త్రిమూర్తులు, ఎంపీటీసీ సభ్యులు గండేపల్లి రామకృష్ణ, వేండ్ర శ్రీను, సొసైటీ అధ్యక్షులు, వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.

మంచి జరిగితేనే ఓట్లు వేయండి

నిడదవోలు: జగనన్న ప్రభుత్వంలో మీ ఇంటిలో మంచి జరిగి ఉంటేనే మరోసారి ఓట్లు వేసి వైఎస్సార్ సీపీకి పట్టం కట్టాలని ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి జి.శ్రీనివాస్‌నాయుడు కోరారు. శనివారం ఉదయం ఆయన పట్టణంలోని 13,14,15,16,17,19, 20 వార్డుల్లో ఎన్నికల ప్రచారం చేశారు. యువత, నాయకులు మోటార్ సైకిళ్ల ర్యాలీగా ప్రచార రథానికి ముందు సాగారు. ప్రచారంలో మున్సిపల్ ఛైర్మన్ భూపతి ఆదినారాయణ పార్టీ పట్టణ శాఖ అధ్యక్షుడు ముంగండి కృపానందం, మున్సిపల్ వైస్ ఛైర్మన్ యలగాడ బాలరాజు, కౌన్సిలర్లు ఎస్‌కే వజీరుద్దీన్, బిర్రె పార్వతి, కొత్తపల్లి సుప్రియ, గోపిరెడ్డి శ్రీనివాస్, పిట్టా పద్మావతి, పడాల శిరీష, అహ్మదున్నీసాబేగం, దాకే అనిల్‌కుమార్, నాయకులు ఎస్‌కే చాన్‌బాషా, గంగుల గోపీయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

వనితకు మద్దతుగా ఇంటింటా ప్రచారం



నల్లజర్ల మండలం ఆవపాడు గ్రామంలో ప్రచారం చేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు



గోపాలపురం మండలం గోపవరం ప్రచారంలో వైఎస్సార్ సీపీ మహిళా విభాగం సభ్యులు

నల్లజర్ల: వైఎస్సార్ సీపీ గోపాలపురం ఎమ్మెల్యే అభ్యర్థి, హోం మంత్రి తానేటి వనిత, రాజమహేంద్రవరం ఎంపీ అభ్యర్థి డాక్టర్ గూడూరి శ్రీనివాస్‌లను గెలిపించాలని కోరుతూ శనివారం రాత్రి మండలంలోని ఆవపాడులో ఆ పార్టీ నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. తొలుత గ్రామదేవత ముత్యాలమ్మ గుడిలో వారు పూజలు చేశారు. తర్వాత ఇంటింటికీ వెళ్లి వైఎస్సార్ సీపీ మేనిఫెస్టోలోని అంశాల ఓటర్లకు వివరించారు. ప్రచారంలో వైస్ ఎంపీపీ అచ్యుత శివాజీ, పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు అచ్యుత వెంకటస్వామి, వైఎస్సార్ సీపీ ట్రేడ్ యూనియన్ నాయకుడు మద్దూరి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

గోపాలపురం మండలంలో..

గోపాలపురం: అసెంబ్లీ అభ్యర్థి తానేటి వనిత, లోక్‌సభ అభ్యర్థి డాక్టర్ గూడూరి శ్రీనివాస్ గెలుపు కోసం వైఎస్సార్ సీపీ నాయకులు మండలంలో ఎన్నికల ప్రచారాన్ని వేగవంతం చేశారు. ఆ పార్టీ మండల కన్వీనర్ పోతిరెడ్డి నాగరాజు, మహిళా కన్వీనర్ యండపల్లి కవిత, సర్పంచులు పఠాన్ అన్వర్ బాషా, సాలి వేణు, యండపల్లి శేఖర్‌బాబు, మడిచర్ల ప్రసాద్, ఇళ్ళ శ్రీరామమూర్తి, వాదాలకుంటలో ఎంపీపీ వుండవల్లి సత్యనారాయణ, భీమోలులో జెడ్పీటీసీ సభ్యురాలు కాకులపాటి లలిత ఆధ్వర్యంలో ప్రచారం సాగించారు.

ముస్లింల ప్రచారం

దేవరపల్లి: వైఎస్సార్ సీపీ గోపాలపురం ఎమ్మెల్యే అభ్యర్థి, రాష్ట్ర హోం మంత్రి తానేటి వనిత, రాజమహేంద్రవరం లోక్‌సభ అభ్యర్థి డాక్టర్ గూడూరి శ్రీనివాస్‌కు మద్దతుగా మండలంలోని యాదవోలు, చిన్నాయగూడెంలలో ముస్లింలు రెండు రోజులుగా ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. ఐదేళ్లలో ప్రభుత్వం అందజేసిన సంక్షేమ ఫలాలను ఓటర్లకు వివరించి ఈ నెల 13న జరగనున్న పోలింగ్‌లో రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుకు వేసి తానేటి వనిత, డాక్టర్ గూడూరి శ్రీనివాస్‌లను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతున్నారు. రెండు గ్రామాల్లోని 140 కుటుంబాలను వారు కలిసి ఓట్లు అభ్యర్థించారు. ప్రచారంలో ఆ పార్టీ రాజమహేంద్రవరం పార్లమెంట్ సీనియర్ నాయకులు అమానుల్లా బేగ్, జిల్లా కార్యదర్శి మస్తాన్ బేగ్, సంయుక్త కార్యదర్శి శమీ ఖాన్, రాజమహేంద్రవరం రూరల్ కార్యదర్శి మ్యాజిక్ బాషా, చిన్నాయగూడెం, యాదవోలు గ్రామాల మసీదు ముస్లిం పెద్దలు ఎండీ బాదుషా, షేక్ వల్లీ తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబుకు ఓటమి భయం



పెనకనమెట్ట ప్రచారంలో ప్రజలకు అభివాదం చేస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి తలారి వెంకట్రావు


- అందుకే అబద్ధపు హామీలిస్తున్నారు
- వైఎస్సార్ సీపీ కొవ్వూరు ఎమ్మెల్యే అభ్యర్థి తలారి వెంకట్రావు
- పెనకనమెట్ట, దొమ్మేరుల్లో ప్రచారం



పెనకనమెట్టలో రాజీవ్ కృష్ణకు శాలువా కప్పి సత్కరిస్తున్న బండి పట్టాభి రామారావు

కొవ్వూరు: ఈ ఎన్నికల్లో చంద్రబాబుకు ఓటమి భయం పట్టుకుని, అందుకే ఓటర్లను మభ్యపెట్టేందుకు అబద్ధపు హామీలు ఇస్తున్నారని వైఎస్సార్ సీపీ కొవ్వూరు ఎమ్మెల్యే అభ్యర్థి తలారి వెంకట్రావు అన్నారు. ఓటర్లు మోసపోవద్దని, విజ్ఞతతో ఓటు వేయాలని సూచించారు. మండలంలోని పెనకనమెట్ట, దొమ్మేరు గ్రామాల్లో శనివారం ప్రజారథంపై ఆయన విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వైఎస్సార్ సీపీ అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. పార్టీలతో ప్రమేయం లేకుండా సంక్షేమ పథకాల ద్వారా ప్రతి కుటుంబానికీ లబ్ధి చేకూర్చిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ అమలు చేసిన చూపించడమే కాకుండా మీ ఇంట్లో మంచి జరిగితేనే ఓటు వేయమని అడిగిన దమ్మున్న నేత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. యువకులు, పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున మోటార్ సైకిళ్లలతో తలారి ప్రచారం రథం ముందు ర్యాలీగా సాగారు. పార్టీ నియోజకవర్గ పరిశీలకుడు ఎస్.రాజీవ్‌కృష్ణకు ఏఎంసీ మాజీ చైర్మన్ బండి పట్టాభి రామారావు పెనకనమట్ట గ్రామంలోని తన ఇంటి వద్ద శాలువా కప్పి సత్కరించారు. రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు ఎస్.రాజీవ్‌కృష్ణ, జెడ్పీటీసీ సభ్యురాలు బొంత వెంకటలక్ష్మి, ఏఎంసీ మాజీ చైర్మన్ బండి పట్టాభి రామారావు, మాజీ సర్పంచ్ తాడి వెంకటరెడ్డి (బాబ్జీ), కొలిశెట్టి దేవేంద్ర, దొమ్మేరు సర్పంచ్ తానేటి కుమారి, నాయకులు ముదునూరి నాగరాజు, గారపాటి వెంకటకృష్ణ, సొసైటీ అధ్యక్షుడు ముదునూరి సూర్యనారాయణరాజు, బొల్లిన సతీష్, పేరిచెర్ల సత్యనారాయణరాజు (బోసురాజు), వైఎస్సార్ సీపీ మండల శాఖ అధ్యక్షుడు సుంకర సత్యనారాయణ, జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు చౌటుపల్లి వీరన్న, జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ పోసిన శ్రీలేఖ, ఉప్పులూరి సూరిబాబు, ముళ్లపూడి కాశీవిశ్వనాధ్, గారపాటి శ్రీనివాస్, చాగల్లు ఎంపీపీ మట్టా వీరాస్వామి, తోట రామకృష్ణ ప్రచారంలో పాల్గొన్నారు.

తలారికి మద్దతుగా కుమార్తె ప్రచారం



తలారి వెంకట్రావుకు మద్దతుగా గజ్జరంలో ప్రచారం చేస్తున్న కుమార్తె షాలిని

తాళ్లపూడి: వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి తలారి వెంకట్రావుకు మద్దతుగా ఆయన కుమార్తె షాలిని శనివారం మండలంలోని గజ్జరం గ్రామంలో ఎన్నికల ప్రచారం చేశారు. ఆ గ్రామానికి చెందిన పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి షాలిని ఇంటింటికీ వెళ్లి రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి తన తండ్రి తలారి వెంకట్రావును, ఎంపీ అభ్యర్థి గూడూరి శ్రీనివాస్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. మెనిఫెస్టో వివరించి, నమూనా బ్యాలెట్ పత్రాలను ప్రజలకు అందజేశారు. సర్పంచ్ గండి రాంబాబు, నాయకులు వల్లభని శ్రీహరి, గన్నిన రత్నాజీ, శ్రీను, కార్యకర్తలు పాల్గొన్నారు.

పెద్దేవంలో ఎంపీపీ ఆధ్వర్యంలో..

తాళ్లపూడి: జగన్‌మోహన్ రెడ్డిని మళ్లీ సీఎంను చేయడానికి తామంతా సిద్ధంగా ఉన్నామని ఎంపీపీ జొన్నకూటి పోశిరాజు అన్నారు. జగన్ కోసం సిద్ధం పేరుతో శనివారం బూత్ స్థాయి ప్రచారాన్ని పెద్దేవంలో ఆయన ప్రారంభించారు. బూత్ కమిటీ సభ్యులతో కలిసి ఆయన ఇంటింటికీ ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలని అభ్యర్థించారు. ఐదేళ్లలో అందిన సంక్షేమ పథకాలను, వివరించి వారి అభిప్రాయాలను తీసుకున్నారు. నాయకులు కల్లూరి సుబ్రహ్మణ్యం, సిర్రా గంగారావు, ప్రసాద్, గంగాధర్ తదితరులు ప్రచారంలో పాల్గొన్నారు.